క్లుప్తంగా

ఘనంగా పోషకాహార దినోత్సవం



మాట్లాడుతున్న సీహెచ్‌ఓ విజయవతి

కాళ్ల: గ్రామ ఆరోగ్య పోషకాహార దినోత్సవం కార్యక్రమం కాళ్ల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని గర్భిణులకు, బాలింతలకు ఆరోగ్యం, పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఆరోగ్యశాఖ సిబ్బందితో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమావతి, సీహెచ్‌ఓ విజయవతి, ఏఎన్‌ఎం సుస్మిత పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న నంద్యాల సీతారామయ్య

ఉండి: వృద్ధులకు సేవ చేయడం దైవానుగ్రహమేనని వైఎస్సార్ సీపీ ఆకివీడు మండల కమిటీ అధ్యక్షుడు నంద్యాల సీతారామయ్య చెప్పారు. మండలంలోని మహాదేవపట్నంలోని సన్‌రైజ్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో శుక్రవారం ఆయన దుప్పట్లు, పంపిణీ చేసి, వృద్ధులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్న తల్లిదండ్రుల్ని వృద్ధులుగా చూడవద్దన్నారు. వృద్ధాశ్రమం నిర్వాహకురాలు ఇందిర, వాణి, వైఎస్సార్ సీపీ నాయకులు కేశిరెడ్డి దుర్గారావు, కమ్మిల గోపీ కృష్ణ(బాబి), నంద్యాల సూరిబాబు పాల్గొన్నారు.

కరాటే, కర్రసాము పోటీల్లో ప్రతిభ



పతకాలు సాధించిన భీమవరం, నరసాపురం విద్యార్థులు

భీమవరం అర్బన్: గత నెల డిసెంబర్ 29 నుంచి 31 వరకు తమిళనాడులోని కొయంబత్తూరులో జరిగిన కర్రసాము, కరాటే పోటీలలో భీమవరం, నరసాపురం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రికార్డు సృష్టించారని కరాటే శిక్షకుడు జె.విజయ భాస్కర్ తెలిపారు. మండలంలోని చినఅమిరంలోని కరాటే ఇన్‌స్టిట్యూట్‌లో శుక్రవారం వివరాలు వెల్లడించారు. పోటీల్లో భీమవరం నుంచి కరాటే విద్యార్థులు టి.సాత్విక్, బి.రిషిక్, కె.అభిలాష్, ఎస్.జాతిన్, పి.జాన్సిలాల్ నారాయణ, నరసాపురం విద్యార్థులు సీహెచ్ ఎస్తేరు రాణి, సీహెచ్ కుషల్ హరిహరన్, అబ్దుల్, ఎమ్.చైతన్యలు పాల్గొని కర్రసాములో ఏకధాటిగా గంట సేపు తమ ప్రతిభను చాటి రికార్డు సృష్టించి మెడల్స్ సాధించారన్నారు.

రబీ సాగులో రైతన్న నిమగ్నం



దమ్ము చేస్తున్న ట్రాక్టర్



పొలం పనుల్లో బిజీగా ఉన్న రైతులు

గ్రామాల్లో ముమ్మరంగా నాట్లు

వీరవాసరం: ఈ ఏడాది ఖరీఫ్‌లో గిట్టుబాటు కాని అన్నదాతలు గంపెడాశతో రబీ సాగుకు సన్నద్ధం అయ్యారు. ఖరీఫ్‌లో పంట దిగుబడులు ఎకరానికి 30నుంచి 35 బస్తాలు మాత్రమే వచ్చాయి. వాతావరణం అనుకూలిస్తే రబీలో ఎకరానికి 50నుంచి 60బస్తాల దిగుబడులు వస్తాయని రైతులు ధీమాగా చెబుతున్నారు. ప్రస్తుతం వారు ముమ్మరంగా రబీ సాగు పనులు చేపట్టారు. రబీ వరిసాగు పనుల్లో రైతులు, కూలీలు నిమగ్నమైన ఉన్నారు. కొందరు పొలాలకు దమ్ములు చేస్తుంటే మరికొందరు తొరాలు వేస్తుండగా, ఇంకొందరు నాట్లు వేసే పనిలో ఉన్నారు. భీమవరం నియోజకవర్గంలో రబీలో 28వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నారు. ఇప్పటి వరకూ 2,980 హెక్టార్లలో మాత్రమే వరినాట్లు పూర్తయ్యాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అంతేగాకుండా రబీ పంటకు ఎరువులు కూడా సిద్ధంగా ఉన్నాయని వారు తెలిపారు.

రబీలో పెట్టుబడులు

సాధారణంగా రబీలో వరిసాగుకు పెట్టుబడి ఎకరానికి రూ.20వేల నుంచి రూ.25వేల వరకూ ఖర్చు అవుతుంది. నీటి ఎద్దడి లేకుండా, వాతావరణం అనుకూలిస్తే దిగుబడులు 50 నుంచి 60బస్తాల వరకూ రావచ్చని రైతులు లెక్కలు వేస్తున్నారు. ఇదే జరిగితే తమకు ఖరీఫ్‌లో వచ్చిన నష్టాలను అధిగమించి లాభాల బాట పడతారని రైతులు చెబుతున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 30శాతం వరినాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే ఆకుమడులు తయారయ్యాయి. ఇలా ఆకుమడులు సిద్ధమైన చోట్ల రైతులు నాట్లు వేస్తున్నారు.

అందుబాటులో ఎరువులు

భీమవరం నియోజకవర్గంలో రబీ పంటకు 3,600 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం. ప్రభుత్వం ఇప్పటికే 1200 మెట్రిక్ టన్నుల ఎరువులను సిద్ధం చేసిందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. సొసైటీలు, మార్క్‌ఫెడ్ ద్వారా వాటిని రైతులకు సరఫరా చేయాల్సి ఉంది. ఇప్పటికే ప్రతి సొసైటీ వద్ద ఎరువులు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు.

చురుగ్గా రబీ పనులు

> భీమవరం నియోజకవర్గ వ్యాప్తంగా రబీ వరిసాగు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. వరినాట్లు ముమ్మరంగా చేపట్టగా, నారుమడులు వేస్తున్నారు. డివిజన్ పరిధిలో 10శాతం నాట్లు పూర్తయ్యాయి. మండలాల్లో మాత్రం 30శాతం విస్తీర్ణంలో నాట్లు పూర్తయ్యాయి. రబీకి 3600 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం. మూడు దఫాలుగా వీటిని ప్రభుత్వం సరఫరా చేస్తుంది. మొదటి విడతగా 1200మెట్రిక్ టన్నుల ఎరువులు సిద్ధంగా ఉన్నాయి. – వీరవాసరం, మండల వ్యవసాయాధికారి

8న యూపీఎఫ్ సేవకుల సదస్సు

ఉండి: మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్(యూపీఎఫ్) సేవకుల సదస్సు ఈ నెల 8వ తేదీన భీమవరంలో నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్ష, కార్యదర్శులు పాస్టర్ సోడదాసి పీటర్, పాస్టర్ వై.యోనాతాన్ తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.బుధవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు భీమవరంలోని ఆదర్శ నగర్‌లో యుపీఎఫ్ మండల ఉపాధ్యక్షుడు రెవరెండ్ సన్నేటి చంద్రబాబు విశ్వాస గృహపరిచర్యల ప్రార్థనా మందిర ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో సభ్యులంతా తప్పక హాజరు కావాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిఫ్ ప్రధాన కార్యదర్శి బ్రదర్ మేడిద జాన్సన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారని వివరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భీమవరం: ట్రాక్టర్ ఢీ కొనడంతో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి శుక్రవారం మృతి చెందినట్లు భీమవరం టుటౌన్ ఎస్‌ఐ రెహమాన్ చెప్పారు. డిసెంబర్ నెలలో గరగపర్రు రోడ్డులోని డీమార్ట్ వద్ద నిలబడి ఉన్న పట్టణంలోని లంకపేటలకు చెందిన కె శశికుమార్(45) ప్రమాదశాత్తు ట్రాక్టర్ ఢీకొనడంతో గాయలయ్యాయి. బాధితుడ్ని చికిత్స కోసం భీమవరం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రెహమాన్ చెప్పారు.

సమాజ ప్రగతిలో యువతుల పాత్ర కీలకం



ఆకివీడు: వీవీ.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహిస్తున్న దృశ్యం



భీమవరం: ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆకివీడు: ప్రతి యువతీ సేవల్లో సావిత్రీబాయి పూలే, ధైర్య సాహసాల్లో ఝూన్సీలక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలాని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుజాత పిలుపునిచ్చారు. మండలంలోని దుంపగడప గ్రామంలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూఢ నమ్మకాలతో మహిళలను బంధించిన రోజుల్లోనే ఆమె ధైర్యసాహసాలతో మహిళా విద్యకు పునాది వేశారన్నారు. అలాగే దుంపగడప గ్రామంలోని జెడ్పీ స్కూల్‌లో కూడా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం, సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపాధ్యాయుడు పెంకి విజయకుమార్ సావిత్రిబాయి పూలే సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎస్టీహెచ్ ప్రసాద్ మహిళా టీచర్లను సత్కరించారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆ సంఘ కార్యాలయంలో శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పట్టణ కార్యదర్శి డోకల రవి తేజ పూల మాల వేసి నివాళులర్పించారు.

సావిత్రీబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి

భీమవరం: బాలికల విద్యకు, వికాసానికి పునాదులు వేసిన సావిత్రీబాయి పూలేను మహిళలంతా ఆదర్శంగా తీసుకోవాలని భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నా ఇంకా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజశేఖర్, అమూల్యారావు, సత్యనారాయణ, నర్సింహరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హైందవ శంఖారావం సభకు మద్దతుగా ర్యాలీ



హిందూ సంస్కృతి పరిరక్షించాలని ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆకివీడు: హిందూ సంస్కృతి పరిరక్షణ ద్వారా దేశ సమైక్యతను చాటుకోవాలని బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు భమిడిపాటి సూర్య భాస్కరం పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడ దగ్గర గన్నవరం విమానాశ్రయం సమీపంలోని లైలా క్రీడామైదానంలో జరిగే హైందవ శంఖారావం సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సంస్కృతి పరిరక్షించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో యర్రా రఘు, ఎస్ఎన్‌వీ మాణిక్యాలరావు, కాకర్ల దాసు, భమిడిపాటి సుబ్బారావు, కొండల మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార ఆవశ్యకతపై అవగాహన



పౌష్టికాహార ఆవశ్యకతను వివరిస్తున్న ఐసీడీఎస్, వైద్య సిబ్బంది

ఉండి: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం తగదని ఐసీడీఎస్, వైద్యాధికారులు వివరించారు. శుక్రవారం మండలంలోని యండగండిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విలేజ్ హెల్త్ న్యూట్రీషియన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఉచితంగా అందించే పౌష్టికాహారాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల రక్తహీనతతో పాటు పలు సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఎస్.సాహితీ, ఏఎన్‌ఎం డి.రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిర ఏర్పాటు అభినందనీయం



భీమవరంలో ఉచిత కంటి వైద్యశిబిరంలో కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

భీమవరం: మానవ అవయవాల్లో నేత్రాలు ప్రధానమైనవని కంటి ఇబ్బందులున్న వారికి గంగిపాముల రంగనాయకులు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు భాస్కర్ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. శుక్రవారం పట్టణంలోని డీఎన్నార్ కళాశాల ఆడిటోరియంలో అమెరికన్ ప్రొగ్రెసివ్ తెలుగు అసోసియేషన్, శంకర్ నేత్రాలయ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. వైద్యశిబిరంలో కేవలం కంటి పరీక్షలే గాకుండా అవసరమైన వారికి కంటి ఆపరేషన్స్, కళ్లజోళ్లు, మందులు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం ఎనిమిది రోజులపాటు నిర్వహిస్తున్నందున భీమవరం పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకుడు గంగిపాముల భాస్కర్ మాట్లాడుతూ భీమవరం పరిసర ప్రాంతాల్లోని కంటి ఇబ్బందులు ఉన్నవారికి శిబిరంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని, కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు వెంకట నర్సింహారాజు, గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు), మునిసిపల్‌మాజీ చైర్మన్ కొటికలపూడి గోవిందరావు (చినబాబు), గోకరాజు పాండురంగ రాజు, కోళ్ల నాగేశ్వరరావు, వానపల్లి సూర్యప్రకాశ రావు తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులు రాజకీయాల్లో రాణించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారావు

భీమవరం: నాయీ బ్రాహ్మణులు రాజకీయాల్లో రాణించాలని, మనవాళ్లు రాజకీయాల్లో ఎక్కువగా ఉన్నా అభివృద్ధి సాధించలేకపోయామని నాయి బ్రాహ్మణ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు తాడికొండ నర్సింహరావు అన్నారు. శుక్రవారం భీమవరంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన జిల్లా నాయి బ్రాహ్మణ జేఏసీ సభ్యుల ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కుల సంఘాలు ఐకమత్యంతోనే అభివృద్ధి సాధించగలుగుతాయని ఎదుటవారిని, విమర్శలతోగాకుండా విశ్లేషణ, ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం జిల్లా నాయి బ్రాహ్మణ జేఏసి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా పట్నాల గణపతి, తుంపాలా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా వడ్లది కృష్ణ, మల్లువలస అప్పారావు, యువజన విభాగం అధ్యక్షుడిగా కోడూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా తాతపూడి శివ గణేష్, ఉపాధ్యక్షుడిగా మల్లువలస హరికృష్ణ, బుడుమూరి వెంకట్, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ యువజన జేఏసి రాష్ట్ర కన్వీనర్ కోర్నెపాటి నరేష్, మల్లువలస రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

30 కాసుల బంగారం చోరీ

భీమవరం: భీమవరం రెండో పట్టణ పరిధిలో శుక్రవారం తాళంవేసి ఉన్న ఇంట్లో 30 కాసుల బంగారం చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రెండో పట్టణ పరిధి అడ్డవంతెన సమీపంలోని కె.రాంబాబు కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి గత నెల డిసెంబర్ 20న హైదరాబాద్ వెళ్లారు. జనవరి 2న తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు పగలగొట్టి ఉండటంతో వెంటనే బీరువాలో వస్తువులు చెల్లాచెదురుగా ఉన్నాయి. 30 కాసుల బంగారం, 50 వేల నగదు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు కె.రాంబాబు ఫిర్యాదు చేశారు. సీఐ జి.కాళీచరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు

భీమవరం: భీమవరం వన్‌టౌన్ పరిధిలో శుక్రవారం బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం ఈ నెల 2న గునుపూడికి చెందిన బాలిక పట్ల జామి రవి, పోతునూరి వినమ్, జామి దుర్గారావు అసభ్యకరంగా ప్రవర్తించారు. దీంతో తాము వారిని ప్రశ్నించడంతో తమను కొట్టి గాయపరిచారంటూ బాలిక చిన్నాన్న పోలీసులను ఆశ్రయించాడు. అయితే బాలిక చిన్నాన్న పాత గొడవలు నేపథ్యంలో కొట్టి గాయపరిచాడని దుర్గారావు కూడా ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీని సద్వినియోగం చేసుకోవాలి

భీమవరం(ప్రకాశం చౌక్): ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం భీమవరం కొత్త బస్టాండ్ నుంచి ప్రకాశం చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తణుకు డిపో మేనేజరు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ర్గో డోర్ డెలివరీ సదుపాయం అందరూ వినియోగించుకోవాలని, ఈ మాసోత్సవాల్లో డోర్ డెలివరీ బుకింగ్స్ చేసుకున్న వారికి వారం వారం లక్కీ డిప్ ద్వారా ముగ్గురు ప్రయాణికులకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో అసిస్టెంట్ మేనేజర్ వై.సురేష్ ,అకౌంట్స్ ఆఫీసర్ ఎస్.వి.రావు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఉండి: మండలంలో వివిధ కారణాలతో ఖాళీ అయిన నాలు రేషన్‌షాపులకు శాశ్వత ప్రాతిపదికన డీలర్ల నియామకం చేపట్టామని అర్హులు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చునని సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ మహేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఉండిలో (షాపు నంబర్-8, బీసీ బీ), షాపు నంబర్-25 పెదపుల్లేరు (ఎస్సీ), షాపు నంబర్-36 మహదేవపట్నం(ఎస్సీ ఉమెన్), షాపు నంబర్ 37 యండగండి (ఓసీ) రిజర్వేషన్‌ల పద్ధతిలో కేటాయించామన్నారు. దరఖాస్తుదారులు వారి కులము, విద్యార్హత, ఆర్థిక స్తోమత, నివాసం, ఆధార్, రైస్‌కార్డు నకళ్లను జతరపచి ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏ షాపునకు దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత గ్రామానికి చెందినవారై ఉండాలని చెప్పారు. దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో లేదా డివిజన్ అధికారి భీమవరం వారి కార్యాలయంలో అందేలా రిజిస్టర్డ్ పోస్టు లేదా స్వయంగా అందించాలని తెలిపారు.

కాళ్లలో..

కాళ్ల: మండలంలో కొత్తగా రేషన్ షాపులు ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ జి.సుందర సింగ్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. మండలంలోని షాపు-12 కాళ్ల గ్రామం (బీసీ-బీ ఉమెన్), షాపు-19 కాళ్ళకూరు- (ఓసీ), షాపు-26 కలవపూడి (ఓసీ - ఉమెన్, ఈడబ్ల్యూఎస్)లకు కేటాయించామన్నారు. ఈ నెల 12వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవచ్చునని చెప్పారు. ఇంటర్ పూర్తి, చదువుతున్న, ఫెయిల్ అయినవారైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు అర్హులన్నారు.

మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ఉండి: రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సోమవారం ఉండిలో పర్యటించనున్న దృష్ట్యా భీమవరం డీఎస్పీ జయసూర్య శుక్రవారం ఉండిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్థితిని పోలీసు అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలిచ్చారు.

డీఏ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

ఉండి: రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడ్డ డీఏలను వెంటనే విడుదల చేయాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్మత్స వెంకటసత్యనారాయణరాజు అన్నారు. శుక్రవారం ఉండి శివారు పులుగుమ్మ ప్రాథమిక పాఠశాలలో మండల శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంర్భంగా మండలశాఖ గౌరవాధ్యక్షుడిగా టి.రాబర్ట్, జిల్లా కార్యదర్శిగా వి.సాల్మన్‌రాజు, మండలశాఖ అసోసియేట్ అధ్యక్షుడిగా జి.తేజా వెంకట దినేష్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరాజు మాట్లాడుతూ జీఓ నంబర్ 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

11న ఉచిత తలసేమియా కేర్ సెంటర్ ప్రారంభం

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలో ఎఎస్ఎన్ రాజు చారిటబుల్ ట్రస్టులో ఉచిత తలసేమియా కేర్ సెంటర్‌ను ఈనెల 11న ప్రారంభిస్తున్నట్లు ఎఎస్ఎన్ రాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లూరి సూర్యనారాయణరాజు తెలిపారు. శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఎఎస్ఎన్‌రాజు మాట్లాడుతూ తమ ట్రస్టులో భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎఎస్ఎన్ ప్లాజా నందు ఉచిత తలసేమియా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.


GRAND OPENING IN BHIMAVARAM
విజేత
Fresh Healthy Living
04th January | Saturday | 04:41 PM
scan for location
Vijetha Supermarkets
Juvvalapalem Road,
Beside Bharat Petrol Pump, Balusumoodi,
Bhimavaram, Andhra Pradesh 534202
Ph.: 73373 23513
COMBI PACK
Freedom Sunflower Oil 5L Jar
Vijetha Premium Sugar 1kg
Aashirvaad Whole Wheat Atta 5+1kg
MRP. 1337/-
VIJETHA PRICE ₹1089 ONLY
SAVE ₹248
OFFER VALID FROM 4th TO 19th JANUARY 2025 ONLY
On Purchase of ₹999/- Get VIJETHA PREMIUM SUGAR 1KG FREE
OFFERS VALID FROM 4th TO 6th JANUARY 2025 ONLY.
SWEET CORN PER PC Vijetha Price ₹8
TOMATO LOCAL PER KG Vijetha Price ₹9
CAULIFLOWER PER PC Vijetha Price ₹15
BENDI PER KG Vijetha Price ₹28
ONION RED PER KG Vijetha Price ₹29
POTATO PER KG Vijetha Price ₹29
KIRAN MELON PER KG Vijetha Price ₹15
BANANA FRUIT PER KG Vijetha Price ₹29
PAPAYA PER KG Vijetha Price ₹29
APPLE ROYAL GALA PER KG Vijetha Price ₹199
BASMATHI RICE LOOSE PER KG Vijetha Price ₹88
IDLY RAWA LOOSE PER KG Vijetha Price ₹37
SUGAR LOOSE PER KG Vijetha Price ₹39
PALLI LOOSE PER KG Vijetha Price ₹124
URAD ROUND LOOSE PER KG Vijetha Price ₹119
TOOR DAL LOOSE PER KG Vijetha Price ₹148
AADHAAR SUNFLOWE OIL 1LTR POUCH MRP ₹ 160 Vijetha Price ₹135 ONLY
HERITAGE BUFFALO GHEE 1000ML POUCH MRP ₹ 685 Vijetha Price ₹599 ONLY
DAAWATH HERITAGE BASMATHI RICE 1KG MRP ₹ 269 Vijetha Price ₹110 ONLY
3ROSES NATURAL CARE TEA POWDER 500G MRP ₹ 470 Vijetha Offer ₹35 OFF ON MRP
TAJ MAHAL TEA POWDER 500G MRP ₹ 470 Vijetha Offer ₹25 OFF ON MRP
BRU GREEN LABEL COFFEE POWDER 500G MRP ₹ 380 Vijetha Offer ₹20 OFF ON MRP
BRU INSTANT COFFEE POWDER 200G POUCH MRP ₹ 600 Vijetha Offer ₹50 OFF ON MRP
BOOST REGULAR 750G POUCH / HORLICKS PLAIN 750G REFILL MRP ₹ 469/459 Vijetha Offer ₹100 OFF ON MRP
TSF MILK BREAD 450G/ PAV BUN /CAKE 200G/ MUFFINS / DONUT 160G (SELECTED RANGE) Vijetha Offer BUY 1 GET 1 FREE
VIJETHA WHOLE WHEAT ATTA 1KG / 5KG MRP ₹ 90/445 Vijetha Offer BUY 1 GET 1 FREE
ORIGINAL KIMIA DATES / ELEPHANT DATES KIMJO / ASRA KIMIA DATES 400G BOX Vijetha Offer BUY 1 GET 1 FREE
PARACHUTE COCONUT OIL 600ML MRP ₹ 296 Vijetha Offer ₹75 OFF ON MRP
OFFERS VALID FROM 4th TO 6th JANUARY 2025 ONLY. VISIT OUR STORE FOR MANY MORE OFFERS
VIJETHA Fresh Healthy Living
Vijetha Supermarkets Pvt. Ltd.
Telangana & Andhra Pradesh
Address: HO. 5-4/6, Balaji Towers, Chandanagar, Hyderabad - 500050
vijethasupermarkets
VijethaSuperMarketsPvtLtd
SINCE 1999 In Customer Service